నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**విధ్వా పునర్వివాహ్**

వితంతువుల కోసం 'విధ్వా పునర్వివాహ్ ప్రోత్సాహన్ యోజన' పేరుతో కొత్త పథకాన్ని జార్ఖండ్ సీఎం చంపయీ సోరెన్ మార్చి 7న ప్రారంభించారు. వితంతువులు మళ్లీ వివాహం చేసుకుంటే ఈ పథకం కింద రూ.2 లక్షల ప్రోత్సాహం జార్ఖండ్ ప్రభుత్వం అందిస్తుంది. దేశంలోనే ఇలాంటి పథకం మొదటిసారి తామే తీసుకువచ్చామని సీఎం పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, ఆదాయ పన్ను కట్టేవారికి ఈ పథకం వర్తించదు.

nipuna
Every Wednesday Free Supplement
07.
10 ఏప్రిల్ 2024
పేజీలు 8

# భారతదేశంలో వెట్టి వ్యవస్థపై పరిశోధన చేసిన వారు?




**1. స్టేట్‌మెంట్స్..**

ఎ. భౌగోళిక విస్తీర్ణం పరంగా, జనాభా పరంగా 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో తెలంగాణ వరుసగా 11, 12వ స్థానాల్లో ఉంది

బి. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో షెడ్యూల్డ్ కులాలు, తెగల జనాభా శాతం వరుసగా 15.44 శాతం, 9.34 శాతం

సి. 2011 జనాభా లెక్కల ప్రకారం స్త్రీ పురుష నిష్పత్తి భారతదేశంలో, తెలంగాణలో వరుసగా 943, 988

**పై వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించండి?**

1) ఎ సరైనది, బి, సి తప్పు
2) ఎ, బి సరైనవి, సి తప్పు
3) ఎ, బి, సి తప్పు 4) ఎ, బి, సి సరైనవి

**2. తెలంగాణ జనాభాలో తెలుగు భాష మాట్లాడే వారి శాతం?**

1) 70 2) 72
3) 74 4) 76

**3. తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన 9 రోజుల బతుకమ్మ పండుగలో బతుకమ్మ ఆడని రోజు?**

1) 4 2) 5 3) 6 4) 7

**4. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తించిన సమ్మక్క సారక్క జాతరను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించిన సంవత్సరం?**

1) 1994 2) 1996
3) 1998 4) 2004

**5. స్టేట్‌మెంట్స్**

ఎ. ప్రతి సంవత్సరం దీపావళి తర్వాత 2వ రోజున హైదరాబాద్‌లో గొల్ల కురుమ కులస్థులు సదర్ ఉత్సవాన్ని జరుపుకొంటారు

బి. తెలంగాణ హిందూ-ముస్లిం ఐక్యతకు ప్రతిబింబం పీర్ల పండుగ

సి. తెలంగాణ తిరుపతి దేవాలయంగా గుర్తింపు పొందిన మన్నెంకొండ వేంకటేశ్వర స్వామి దేవాలయం వనపర్తి జిల్లాలో ఉంది

**పై వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించండి?**

1) ఎ, బి సరైనవి, సి తప్పు
2) ఎ సరైనది, బి, సి తప్పు
3) ఎ తప్పు, బి, సి సరైనవి
4) ఎ, సి తప్పు, బి సరైనది

**6. 'నా గొడవ' ఎవరి రచన?**

1) సుద్దాల హనుమంతు
2) గద్దర్ 3) నందిని సిధారెడ్డి
4) కాళోజీ నారాయణరావు

**7. కింది అంశాలు, వాటికి సంబంధించిన ప్రముఖులను జతపర్చండి?**

ఎ. నా తెలంగాణ కోటి రతనాల వీణ — 1. సి. నారాయణ రెడ్డి
బి. విశ్వంభర — 2. దాశరథి
సి. ప్రజల మనిషి — 3. గద్దర్
డి. అమ్మా తెలంగాణమా ఆకలికేకల గానమా — 4. వట్టికోట ఆళ్వారుస్వామి

1) ఎ-4, బి-3, సి-1, డి-2
2) ఎ-3, బి-4, సి-2, డి-1
3) ఎ-2, బి-1, సి-4, డి-3
4) ఎ-3, బి-2, సి-4, డి-1

**8. సరికాని అంశాన్ని గుర్తించండి?**

1) నిజాం కాలంలో తెలంగాణలో గ్రామ రెవెన్యూ సంబంధిత అంశాలను పటేల్ వ్యవస్థ చూసుకొనేది
2) హనుమకొండలోని వేయిస్తంభాల గుడిని రుద్రదేవుడు నిర్మించాడు
3) తెలంగాణలో సమ్మక్క సారక్క జాతర తర్వాత రెండో అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తించిన నాగోబా జాతర ఇంద్రవెల్లి ప్రాంతంలోని కేస్లాపూర్‌లో జరుగుతుంది
4) తెలంగాణ వంటకాల్లో ప్రసిద్ధి చెందిన సకినాలు, సర్వపిండి బియ్యం పిండితో తయారు చేస్తారు

**9. నిజాం కాలంలో తెలంగాణలో భూస్వాములు గ్రామ సేవక కులాలను శ్రమ దోపిడీకి గురి చేయడాన్ని ఏమని పిలుస్తారు?**

1) సామాజిక దోపిడీ
2) బానిసత్వం 3) వెట్టి
4) అణచివేత

**10. కింది వెట్టి రూపం, రాష్ట్రాలను జతపర్చండి?**

ఎ. సుమంగళి తిత్తమ్ — 1. పశ్చిమ బెంగాల్
బి. గొట్టి — 2. మధ్యప్రదేశ్
సి. బాదెన్ — 3. తమిళనాడు
డి. కబాడీ — 4. ఒడిశా

1) ఎ-4, బి-2, సి-1, డి-3
2) ఎ-3, బి-4, సి-1, డి-2
3) ఎ-1, బి-2, సి-3, డి-4
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**11. నిజాం కాలంలో నిమ్న కులాలు వెట్టిలోకి నెట్టడానికి కారణమైన వడ్డీ రూపం?**

1) తింకతీయ 2) కళ్లం
3) బిడ 4) నాగు

**12. స్టేట్‌మెంట్స్.**

ఎ. వెట్టిచాకిరీ నిర్మూలనకు 1930లో జోగిపేటలో జరిగిన ఆంధ్రమహాసభ మొదటి సమావేశంలో, 1937లో నిజామాబాద్‌లో జరిగిన 6వ సమావేశంలో, 1942లో ధర్మారంలో జరిగిన 7వ సమావేశంలో ప్రత్యేక తీర్మానాలు చేశారు

బి. వెట్టి నిర్మూలన ఆర్డినెన్స్ 1975, అక్టోబర్ 25న ఆమోదించగా ఆచరణలోకి వచ్చింది

సి. వెట్టి నిర్మూలన చట్టాన్ని 1977లో రూపొందించారు

**పై వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించండి?**

1) ఎ సరైనవి, బి, సి తప్పు
2) ఎ, బి సరైనవి, సి తప్పు
3) ఎ, బి తప్పు, సి సరైనది
4) ఎ, బి, సి తప్పు

**13. నిజాం కాలంలో వెట్టి నిర్మూలనకు సంబంధించి 1943లో రూపొందించిన విధానం?**

1) హైదరాబాద్ వెట్టిచాకిరీ రద్దు విధానం
2) హైదరాబాద్ భగేలా ఒప్పంద నియంత్రణ విధానం
3) హైదరాబాద్ భగేలా రద్దు విధానం
4) హైదరాబాద్ నిజాం ప్రజాపాలన వెట్టి నియంత్రణ విధానం

**14. భారత రాజ్యాంగంలోని ఏ నిబంధన వెట్టి, బేగార్ వంటి వ్యవస్థను నిషేధించింది?**

1) 21 2) 22
3) 23 4) 24

**15. జాతీయ మానవ హక్కుల కమిషన్ దేశంలో వెట్టిచాకిరీ వ్యవస్థ ఎక్కువగా ఉన్న జిల్లాలు, పరిశ్రమలు, వృత్తులను గుర్తించడానికి ఎవరి నేతృత్వంలో నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేశారు?**

1) ఆర్‌సీ మల్హోత్ర
2) శాంతాసిన్హా
3) కుల్దీప్ సింగ్
4) ఎస్ఆర్ శంకరన్

**16. స్టేట్‌మెంట్స్.**

ఎ. జోగిని వ్యవస్థలో ప్రధానంగా దళిత కులాలకు చెందిన 8 నుంచి 12 సంవత్సరాల మధ్య వయసుగల బాలికలు ఉంటారు

బి. తెలంగాణలో జోగిని వ్యవస్థ నిర్మూలనలో సంస్కార్ స్వచ్ఛంద సేవా సంస్థ దశాబ్దాల పాటు పోరాటం చేసింది

**పై వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించండి?**

1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి తప్పు 4) ఎ, బి సరైనవి

**17. ఆంధ్రప్రదేశ్ జోగిని వ్యవస్థ నిర్మూలన చట్టాన్ని రూపొందించిన సంవత్సరం?**

1) 1987 2) 1988
3) 1989 4) 1990

**18. తెలంగాణలో జోగిని, దేవదాసి వ్యవస్థల్లో ఉన్న ఒంటరి మహిళలకు కూడా పెన్షన్ అందించే పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?**

1) 2016 2) 2017
3) 2018 4) 2019

**19. జోగిని వ్యవస్థ గురించి మతం ముసుగులో వ్యభిచారం అనే పుస్తకాన్ని రచించిన వారు?**

1) హేమలతా లవణం
2) వకుళాభరణం లలిత
3) వీఆర్ రాసాని
4) వీ శాంతి ప్రబోధ

**20. కింది చట్టం, సంవత్సరాలను జతపర్చండి?**

ఎ. బొంబాయి దేవదాసి చట్టం — 1. 1940
బి. మైసూరు దేవదాసి చట్టం — 2. 1947
సి. మద్రాస్ దేవదాసి (నిషేధ) చట్టం — 3. 1988
డి. కర్ణాటక దేవదాసి (నిషేధ) చట్టం — 4. 1934
ఇ. ఆంధ్రప్రదేశ్ దేవదాసి (నిషేధ) చట్టం — 5. 1982

1) ఎ-5, బి-3, సి-2, డి-1, ఇ-4
2) ఎ-4, బి-5, సి-1, డి-3, ఇ-2
3) ఎ-5, బి-4, సి-3, డి-2, ఇ-2
4) ఎ-4, బి-1, సి-2, డి-5, ఇ-3

**21. కింది వాటిని జతపర్చండి?**

ఎ. మాతంగి — 1. విజయనగరం
బి. తాయారమ్మ — 2. రంగారెడ్డి
సి. అంబాబాయి — 3. కరీంనగర్
డి. పార్వతి — 4. ప్రకాశం

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-2, సి-3, డి-1
3) ఎ-4, బి-1, సి-2, డి-3
4) ఎ-3, బి-4, సి-1, డి-2

**22. దేవదాసి వ్యవస్థకు సంబంధించిన రచనలు, రచయితలను జతపర్చండి?**

ఎ. గుడి దోపిడీ — 1. శ్రీపాద సుబ్రమణ్య శాస్త్రి
బి. కలుపు మొక్కలు — 2. వకుళాభరణం లలిత
సి. దేవదాసీ వ్యవస్థ — 3. వాత్స్యాయనుడు
డి. కామసూత్ర — 4. కేవీ రమణారెడ్డి

1) ఎ-1, బి-2, సి-4, డి-3
2) ఎ-4, బి-3, సి-1, డి-2
3) ఎ-3, బి-1, సి-2, డి-4
4) ఎ-4, బి-1, సి-2, డి-3

**23. స్టేట్‌మెంట్స్**

ఎ. దేవదాసిల్లో వివిధ కులాల వారు ఉంటారు

బి. జోగిని, దేవదాసి వ్యవస్థల్లో బ్రాహ్మణేతర పూజారి అయిన పోతరాజు మంగళసూత్ర ధారణ చేస్తాడు

**పై వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించండి?**

1) ఎ తప్పు, బి సరైనది
2) ఎ సరైనది, బి తప్పు
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

**24. జోగినిలకు పునరావాసాన్ని కల్పించే లక్ష్యంతో 1986లో నిజామాబాద్ జిల్లాలోని వర్నిలో స్థాపించినది?**

1) చెల్లి నిలయం
2) జోగిని నిలయం
3) జోగిని ఆశ్రయం
4) చెల్లి సంక్షేమ బోర్డు

**25. భారతదేశంలో వెట్టి వ్యవస్థపై పరిశోధన చేసిన వారు?**

1) ఆస్కార్ లూయిస్, ఒప్లర్ అండ్ సింగ్, మిల్లర్ కొచ్చిన్
2) ఆస్కార్ ఆర్నాల్డ్, ఎంఎన్ శ్రీనివాస్, ఎస్‌సీ దూబే
3) ఎస్‌సీ దూబే, ప్రతాప్ సింగ్, కల్నల్ జైపాల్ సింగ్
4) మిల్లర్ కొచ్చిన్, మహదేవ్ సింగ్, ధన్ సింగ్ అండ్ రామ్‌నాథ్

**26. నిజాం కాలంలో హైదరాబాద్ సంస్థానంలో జోగిని వ్యవస్థ నిర్మూలన కోసం దశాబ్దాల పాటు పోరాటం చేసిన వారు?**

1) రావు బహదూర్ వెంకట్రామ్ రెడ్డి
2) షోయబుల్లా ఖాన్
3) భాగ్యరెడ్డి వర్మ
4) తుర్రెబాజ్ ఖాన్

**27. జోగిని వ్యవస్థ గురించి వివరించిన క్రీ.శ. 3వ శతాబ్దానికి చెందిన శాసనం?**

1) జోగిని శాసనం
2) జోగిమర శాసనం
3) జోగిని మహామరణ శాసనం
4) జోగిని నిర్మాణ శాసనం

**28. ప్రముఖ సంఘ సంస్కర్త నారాయణ స్వామి జోగిని, దేవదాసి వ్యవస్థల నిర్మూలన విషయంలో ప్రభుత్వాల పాత్రకు సంబంధించి సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేయడం. దీనికి ప్రతిస్పందనగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్?**

1) జస్టిస్ నాగార్జున రెడ్డి కమిషన్
2) జస్టిస్ రఘునాథరావు కమిషన్
3) జస్టిస్ రంగనాథ మిశ్రా కమిషన్
4) జస్టిస్ రఘురామ రెడ్డి కమిషన్

**29. వెట్టి వ్యవస్థకు కారణం కాని అంశం?**

1) సామాజిక వెనుకబాటుతనం, నాగు అనే వడ్డీ వ్యాపారం
2) నిర్బంధ లెవీ విధానం, నిజాం నిరంకుశ పాలన
3) వంశపారంపర్య అప్పులు, ఆధిక్య కుల భావన
4) నిమ్న కులాల సంస్కృతి, కుల వృత్తులు

**30. స్టేట్‌మెంట్స్**

ఎ. క్రీ.శ. 1215లో ఇంగ్లండ్‌లో రూపొందించిన మాగ్నాకార్టా దేశ ప్రజలందరికీ గౌరవంగా జీవించే హక్కు ఉండాలని పేర్కొన్నది

బి. అమెరికా స్వాతంత్ర్య ప్రకటన (1776) అమెరికన్ బిల్ ఆఫ్ రైట్స్ రూపంలో ప్రాథమిక హక్కుల తీర్మానాన్ని ఆమోదించారు

సి. ఫ్రెంచ్ జాతీయ సభ రూపొందించిన మానవ హక్కుల ప్రకటన (1789) స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే భావనలను ప్రపంచ సమాజాలను ప్రభావితం చేశాయి

డి. ఐక్యరాజ్యసమితి సార్వత్రిక మానవ హక్కుల ప్రకటన (1948) ప్రతి వ్యక్తి గౌరవంగా జీవించే హక్కుకు అంతర్జాతీయ రక్షణను కల్పించింది

**పై వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించండి?**

1) ఎ, బి సరైనవి, సి, డి తప్పు
2) ఎ, బి తప్పు, సి, డి సరైనవి
3) ఎ, బి, సి సరైనవి, సి తప్పు
4) ఎ, బి, సి, డి సరైనవి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-4, | 2-4, | 3-3, | 4-2, |
| 5-4, | 6-4, | 7-3, | 8-1, |
| 9-3, | 10-2, | 11-4, | 12-2, |
| 13-2, | 14-3, | 15-4, | 16-4, |
| 17-2, | 18-2, | 19-2, | 20-4, |
| 21-3, | 22-4, | 23-3, | 24-1, |
| 25-1, | 26-3, | 27-2, | 28-2, |
| 29-4, | 30-4. | | |

నూతనకంటి వెంకట్
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్-1 అధికారుల సంఘం
9849186827